

# మనం
## కడప | అన్నమయ్య




## జల్సాలకు బానిసై దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగ అరెస్ట్

వివరాలు 4లో


## శానిటేషన్ వర్కర్ల జీతాల సమస్యలను పరిష్కరించిన ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి







ప్రొద్దుటూరు జూన్ 23 మనం న్యూస్,, ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 3 నెలల నుంచి కాంట్రాక్టర్ పారిశుద్ధ్య కార్మికులకు జీతాల చెల్లించడం లేదని పారిశుద్ధ్య కార్మికులను గుర్తించి వారికి మద్దతుగా నేడు నిరసన తెలియజేయాలి అనుకున్నాను కానీ ఉదయం 10 గంటల వరకు కాంట్రాక్టర్ కు సమయం ఇవ్వండి అతను పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు వేస్తానన్నాడు అని పార్టీ నేతలు మరియు కలెక్టర్ ఫోన్ చేసి నాకు తెలియజేయగా అందుకే కొంచెం ఆలస్యంగా రావడం జరిగిందని తెలియజేశారు.నేను ఇక్కడికి చేరుకునే సరికే (నెలకు 11,900 చొప్పున) 3 నెలలకు సంబంధించిన జీతాలు కాంట్రాక్టర్ వెయ్యడం మీ ఖాతాలలో జమకావడం జరిగిందని తెలియజేశారు.కానీ కాంట్రాక్టర్ దగ్గర నుంచి మనకు ప్రతి నెల 13,960 రూపాయలు జీతం రావాలని అది కార్మికులకు ఇప్పించే ప్రయత్నం చేస్తామని మీరు చేసే సమ్మె విరమించాలని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి పారిశుద్ధ్య కార్మికులకు తెలియజేయడం జరిగింది.


3 నెలల జీతాలు తమ ఖాతాలలో జమ అయినందున ఎమ్మెల్యే మాట మేరకు సమ్మె విరమించిన జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి పారిశుద్ధ్య కార్మికులు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు బద్వేలు శ్రీనివాసుల రెడ్డి డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి ఆసుపత్రి సూపరిడెంట్ ఆనంద్ బాబు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.





## నేటి నుంచి పెనగలూరులో సంతాన వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు





పెనగలూరు(జూన్ 23), మనంన్యూస్: నేటి నుంచి పెనగలూరు లో శ్రీ సంతాన వేణు గోపాల స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతాయని గ్రామ పురోహితుడు పమిడికాల్వ చెంచు సుబ్బనరసయ్య స్వామి, ఆలయ ధర్మ కర్త జిలకర సుబ్బయ్య తెలిపారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ మట్లి రాజుల కాలంలో నిర్మించిన ఈ ఆలయం అప్పటి నుంచి ప్రతి సంవత్సరం పెద్ద ఎత్తున పండుగలా సంతాన వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు జరుగుతాయని చెప్పారు. 24న తొలి రోజు వర్తక సంఘం వారు అంకురార్పణ, 25 న వడియ రాజులు సంఘం వారు ధ్వజారోహణ, 26న నాయుడు సంఘం వారు ఊంజల్ సేవ, 27 న పంచేటి వారు సింహా వాహన సేవ, 28న రెడ్డి సంఘం వారు హనుమంతు సేవ, 29న ముదిరాజ్ సంఘం వారు గరుడ సేవ, 30న గానేనీ వారు స్వామి కళ్యాణం, జులై 01న బలిజ సంఘం వారు రథోత్సవం , 02 న ఆర్య వైశ్య సంఘం వారు అశ్వ వాహన సేవ, 03న పోలిశెట్టి వారు వసంతోత్సవము జరుగుతాయని చెప్పారు. ప్రతి రోజు హరికథ కాలక్షేపం ఉంటుందని పేర్కొన్నారు. పెద్ద ఎత్తున భక్తులు, ప్రజలు పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులవ్వాలని పిలుపునిచ్చారు.

## నగర అభివృద్ధి, సుందరీకరణపై దృష్టి సారించాలి

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి – బద్వేలు మున్సిపాలిటీలో స్మార్ట్ జల పంపిణీ వ్యవస్థకు రూపకల్పన





కడప, జూన్ 23(మనం న్యూస్) : కడప నగరంలో అధునాతన సాంకేతికతతో నాణ్యమైన నీటి సరఫరా వ్యవస్థతో పాటు.. పచ్చదనం, పరిశుభ్రతను మరింత మెరుగు పరచాల్సిన అవసరం ఉందని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. మంగళవారం రాత్రి కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలులో.. మున్సిపాలిటీలో మౌలిక సదుపాయాల పునరుద్ధరణ, బ్యూటిఫికేషన్ లతో పాటు బద్వేలు మున్సిపాలిటీలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన "స్మార్ట్ జల పంపిణీ వ్యవస్థ" ను అమలు చేసేందుకు చేపట్టిన ప్రణాళికలపై.. కడప నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్.ఎస్. భావన తోపాటు జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లతో కలెక్టర్ సమీక్ష నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నీటి వనరుల సమర్థ వినియోగం, నీటి నష్టాల నివారణ, ప్రజలకు నాణ్యమైన తాగునీటి సరఫరా కోసం ఆధునిక సాంకేతికతను వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు. బద్వేలు మున్సిపాలిటీలో ప్రతిపాదించిన విధానాన్ని పరిశీలించి కడప నగరంతో పాటు.. ఇతర మున్సిపాలిటీల్లోనూ అమలు చేసే అవకాశాలను అధ్యయనం చేయాలని సూచించారు. ఆయా పట్టణాల్లో నీటి సరఫరా వ్యవస్థ, మౌలిక వసతులు, సాంకేతిక అవసరాలపై నివేదిక సిద్ధం చేయాలని కమిషనర్లను ఆదేశించారు. బద్వేలు మున్సిపాలిటీలో నీటి సరఫరా వ్యవస్థను పూర్తిగా సాంకేతిక ఆధారితంగా మార్చే లక్ష్యంతో ఈ ప్రణాళిక రూపొందించబడిందని ప్రతినిధులు తెలిపారు. జలాశయాలు, జాక్‌వెల్‌లు, పంపు కేంద్రాలు, జల శుద్ధి కేంద్రాలు, నిల్వ ట్యాంకులు, పంపిణీ పైపులైన్ల వద్ద ప్రత్యేక పర్యవేక్షణ పరికరాలను ఏర్పాటు చేసి నీటి మట్టాలు, ప్రవాహం, పీడనం, నీటి నాణ్యతను నిరంతరం పరిశీలించే విధంగా వ్యవస్థ పనిచేస్తుందని వివరించారు. దీంతో నీటి నష్టాన్ని గణనీయంగా తగ్గించడంతో పాటు నిర్వహణ వ్యయాలను కూడా నియంత్రించవచ్చని చెప్పారు. జల శుద్ధి కేంద్రాల నుంచి ప్రజలకు చేరే వరకు నీటి నాణ్యతను నిరంతరం పర్యవేక్షించే వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. వీటికి పరిష్కారంగా అంతర్జాల అనుసంధాన పరికరాల ఆధారిత సమగ్ర పర్యవేక్షణ వ్యవస్థను ప్రతిపాదించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. కడప నగరంలో స్మార్ట్ జల పంపిణీ వ్యవస్థను అమలు చేసే అవకాశాలను పరిశీలించి, ఆయా పట్టణాల్లో ఉన్న అనుకూల పరిస్థితులపై సమగ్ర అధ్యయనం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అలాగే కడప నగరంలో మౌలిక సదుపాయాల పునరుద్ధరణ, రోడ్లు, ప్లాంటేషన్, సుందరీకరణ, పచ్చదనం – పరిశుభ్రత మెరుగుపై దృష్టి సారించాలని కార్పోరేషన్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఫర్విడ్ స్మార్ట్ సంస్థ ప్రతినిధులు ప్రతిపాదిత వ్యవస్థకు సంబంధించిన సాంకేతిక అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రత్యక్ష పర్యవేక్షణ కేంద్రం ద్వారా అన్ని జల వనరులు, పంపిణీ వ్యవస్థల పనితీరును ఒకే వేదికపై పరిశీలించే అవకాశం కలుగుతుందని, సమస్యలు తలెత్తిన వెంటనే స్పందించే విధంగా హెచ్చరిక వ్యవస్థ పనిచేస్తుందని సంస్థ ప్రతినిధులు వివరించారు. ఈ సమావేశంలో కడప, బద్వేలు రెవెన్యూ డివిజనల్ అధికారులు మురళి, చంద్రమోహన్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్.ఈ. ఏడుకొండలు, కెఎంసి ఎస్.ఈ. చెన్నకేశవరెడ్డి, అదనపు కమిషనర్ రాకేష్ చంద్రం,బద్వేలు మున్సిపల్ కమిషనర్ కృష్ణా, డీఈ సుమంత్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.




## మెగా జాబ్ మేళా పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే అరవ శ్రీధర్, ముక్కా వరలక్ష్మి

ఓబులవారిపల్లి, జూన్ 23, మనం న్యూస్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గ పరిధిలోని ఓబులవారిపల్లి మండలం ముక్కా వారి పల్లిలో రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ మరియు రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్, కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి టిడిపి మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి లు సంయుక్తంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్, సీడాప్ సంయుక్త ఆధ్వర్యంలో జూన్ 29న రైల్వే కోడూరులో నిర్వహించనున్న మెగా జాబ్ మేళా పోస్టర్‌ను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. చదువు పూర్తి చేసి ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శ్రీసిటీ, మేనకూరు సెజ్, ఈఎంసీ క్లస్టర్, తిరుపతి మరియు చెన్నై ప్రాంతాలకు చెందిన 10కి పైగా ప్రముఖ బహుళజాతి సంస్థలు ఈ జాబ్ మేళాలో పాల్గొని 500కు పైగా ఖాళీల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పదో తరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, బీటెక్, పీజీ ఉత్తీర్ణులైన యువతీ యువకులు ఈ జాబ్ మేళాలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు.జూన్ 29వ తేదీ ఉదయం 8:00 గంటల నుంచి శ్రీ సాయి డిగ్రీ ఒ పీజీ కళాశాల, సాయినగర్, రైల్వే కోడూరులో జాబ్ మేళా నిర్వహించబడుతుందని తెలిపారు. అభ్యర్థులు తమ విద్యార్హతల ధ్రువపత్రాలు, ఆధార్ కార్డు, రెజ్యూమ్, పాస్‌పోర్ట్ సైజు ఫోటోలతో హాజరు కావాలని సూచించారు. అభ్యర్థులు జూన్ 28లోపు నైపుణ్యం పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని, స్పాట్ రిజిస్ట్రేషన్ సదుపాయం కూడా అందుబాటులో ఉంటుందని నిర్వాహకులు వెల్లడించారు.

## వాకా వారి నూతన వధూవరులను ఆశీర్వదించిన రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు





రాయచోటి మనం న్యూస్ జూన్ 23 రాయచోటి పట్టణంలోని ప్రీతం కల్యాణ మండపంలో ఘనంగా నిర్వహించిన వాకా వారి వివాహ మహోత్సవానికి రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, టీటీడీ పాలక మండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్‌బాబు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. రాయచోటి పట్టణం కొత్తపేటకు చెందిన వాకా మల్లికార్జున (అన్నయ్య) గారి కుమారుడు ఆదిత్య మరియు వరలక్ష్మి వివాహ వేడుకలో పాల్గొన్న ప్రసాద్ బాబు నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసి వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, పరస్పర ప్రేమాభిమానాలతో, ఆయురారోగ్య ఐశ్వర్యాలతో కళకళలాడాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి మాట్లాడిన ఆయన, వివాహ బంధం అనేది రెండు కుటుంబాలను కలిపే పవిత్రమైన అనుబంధమని, నూతన దంపతులు జీవితంలోని ప్రతి అడుగులో ఒకరికొకరు తోడుగా నిలుస్తూ ఆదర్శవంతమైన దాంపత్య జీవితాన్ని గడపాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వాకా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన వధూవరులకు తమ ఆశీస్సులు అందజేశారు.




# జల్సాలకు బానిసై దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగ అరెస్ట్

## రూ. 6.5 లక్షల విలువైన సొత్తు స్వాధీనం
## మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి

మదనపల్లి, మనం న్యూస్ జూన్ 23
క్రికెట్ బెట్టింగ్‌లు, జల్సాలకు అలవాటు పడి సులభంగా డబ్బు సంపాదించాలనే దురాశతో అంతర్రాష్ట్ర స్థాయిలో భారీ దొంగతనాలకు పాల్పడుతున్న ఒక కరుడుగట్టిన దొంగను అన్నమయ్య జిల్లా పోలీసులు చాకచక్యంగా అరెస్ట్ చేశారు. మంగళవారం మదనపల్లె ఎస్పీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో లిజిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ కేసు వివరాలను వెల్లడించారు. శ్రీ సత్యసాయి జిల్లా, ధర్మవరంకు చెందిన షేక్ ఖజాపీర్ (30). వృత్తిరీత్యా పెయింటర్ అయిన ఇతనికి పెద్ద కుటుంబం ఉండటం, ఆదాయం చాలకపోవడంతో పాటు క్రికెట్ బెట్టింగ్‌లకు బానిసై చోరీల బాట పట్టాడు. జూన్ 23 ఉదయం చిన్నమండెం మండలం, వండాడి క్రాస్ రోడ్ వద్ద పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా నిందితుడు పట్టుబడ్డాడు.

**రికవరీ చేసిన సొత్తు:**
చిన్నమండెం, కలకడ, గుర్రంకొండ పోలీస్ స్టేషన్ల పరిధిలో చోరీకి గురైన రూ. 6 లక్షల విలువైన 42 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ. 50 వేల విలువైన 250 గ్రాముల వెండి వస్తువులు మరియు ఒక స్ప్లెండర్ ప్లస్ ద్విచక్ర వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

నేర చరిత్ర: నిందితుడిపై గతంలో అనంతపురం జిల్లాలో 20, కర్ణాటకలో 10, అన్నమయ్య జిల్లాలో 10 పాత కేసులు ఉన్నాయి. తాజాగా అన్నమయ్య జిల్లాలో నమోదైన 7 కేసుల్లో ఇతనే ప్రధాన ముద్దాయి.


ఈ సందర్భంగా జిల్లా ప్రజలను ఉద్దేశించి ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి గారు పలు కీలక సూచనలు చేశారు..

యువత క్రికెట్ బెట్టింగ్‌లు, ఆన్‌లైన్ జూదాలు వంటి జల్సాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దు. సులభంగా డబ్బు సంపాదించాలనే అత్యాశ నేరాల వైపు అడుగులు వేయిస్తుంది. వేసవి సెలవులు లేదా ఇతర పనుల నిమిత్తం ఇళ్లకు తాళాలు వేసి ఊరెళ్లేవారు తప్పనిసరిగా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి. దొంగతనాలను నివారించడానికి ప్రతి కాలనీ, వీధుల్లో, వ్యాపార సముదాయాల వద్ద ప్రజలు స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి.

మీ పరిసరాల్లో ఎవరైనా కొత్త వ్యక్తులు లేదా అనుమానాస్పదంగా తిరుగుతున్న వారు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు లేదా అత్యవసర నంబర్ డయల్ 112 కు సమాచారం అందించాలి. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతాము.

ఈ కేసును విజయవంతంగా ఛేదించి, నిందితుడిని పట్టుకోవడంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన రాయచోటి డీఎస్పీ ఎం.ఆర్. కృష్ణమోహన్, సీసీఎస్ సీఐ చంద్రశేఖర్, రూరల్ ఇన్‌స్పెక్టర్ ఎస్.కె. రోషన్, చిన్నమండెం ఎస్ఐ వి. సుధాకర్ తదితర పోలీస్ సిబ్బందిని క్రైమ్ సిబ్బందిని ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించారు.

# విబి రాంజీ జీ పథకాన్ని రద్దుచేసి పాత ఉపాధిహామీ చట్టాన్ని అమలుచేయాలి: ఎం. జయరామయ్య




రైల్వేకోడూరు, జూన్ 23, మనంన్యూస్: భారత్ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ సమితి మరియు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం పిలుపు మేరకు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రైల్వే కోడూరు నియోజకవర్గం ఆధ్వర్యంలో మంగళ వారం స్థానిక రైల్వేకోడూరు మండల ఎమ్మార్వో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ నవీన్ కు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి జయ రామయ్య, ఎఐటియుసి నియోజవర్గ కార్యదర్శి గంగాధర్ హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి, విబిజి రామ్ జి అనే కొత్త చట్టం తెచ్చి పేదల నోట్లో మట్టి కొట్టాలని ప్రయత్నం చేస్తున్నట్లు స్పష్టంగా కనబడుతున్నదని,ఉపాధి హామీ నిధుల్లో ఏపీకి భారీగా 40వేల కోట్ల కోత పడుతున్నట్లు అర్థమవుతున్నదని, రాష్ట్ర ప్రయోజనాలపై రాష్ట్ర కూటమి ప్రభుత్వం మాటైనా కూడా మాట్లాడని పరిస్థితిలో వున్నదని అన్నారు.ఆంధ్రప్రదేశ్ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ముఖ్యంగా మన కరువు ప్రాంతాల మెట్ట ప్రాంతాల్లోనే లక్షలాది కుటుంబాలకు ఉపాధి హామీ ఓ కీలకమైన జీవనాధారం అని 2014, 2015 నుంచి 2025, 2026 వరకు ఉపాధి హామీ చట్టం కింద ఆంధ్రప్రదేశ్ కు కేంద్రం నుంచి సుమారు 77.400 వేల కోట్లు వచ్చాయని, అదే కాలంలో దేశవ్యాప్తంగా ఉపాధి హామీపై జరిగిన వ్యయంలో దాదాపు 8.8% అని,కానీ కేంద్రం కొత్తగా తీసుకొస్తున్న వీబిజి రాంజీ జి విధానం ప్రకారం నిధులు కేటాయింపులు జరిగితే ఆంధ్రప్రదేశ్ కు వాటా 8.8% నుంచి కేవలం 4.22 శాతానికి పడిపోయే ప్రమాదం ఉందని ఆవేదన చెందారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నాలుగు నుంచి ఐదు వేల కోట్ల రూపాయలు ఆర్థిక నష్టం కలగబోతుంది దీనివల్ల రాష్ట్రవ్యాప్తంగా లక్షలాదిమంది గ్రామీణ ప్రాంత వ్యవసాయ కూలీలు కోట్లాది రూపాయలు ఆదాయాన్ని కోల్పోతారని అన్నారు.ఇక నిబంధనలు విషయానికొస్తే నిజానికి ఊహించని దానికంటే ఇంకా ఎక్కువ నష్టం కలిగే ప్రమాదం ఉందని, తీవ్రమైన ఎండలో పని చేస్తూ గ్రామీణ ఉపాధి కూలీల ప్రాణాలు కోల్పోతున్నారని, ఉపాధి కూలీల భద్రత,ఆరోగ్యం పని పరిస్థితులపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడానికి అవకాశం ఉందన్నారు. ముఖ ఆధారిత గుర్తింపు ఐరిష్ విధానం సాంకేతిక లోపాలవల్ల ఉపాధి కూలీలు కొత్త ఇబ్బందులను ఎదుర్కోవలసి వస్తుందని, హాజరు నమోదు,పని ప్రాధాన్యత,వేతనాలు విషయంలో ఇది మరో అడ్డంకిగా మారబోతుందని, ఉపాధి కూలీల పని డిమాండ్ చేసే హక్కు కొత్త చట్టం వల్ల కోల్పోవాల్సి వస్తుందని,వ్యవసాయ సీజన్ లో మూడు నెలలు సీలింగ్ పెట్టడం వల్ల వర్షాభావ పరిస్థితులు కరువు కాటకాలు సంభవించినప్పుడు ఉపాధి పనులు పెట్టకపోతే గ్రామీణ పేదలు వలస బాట పట్టవలసి వస్తుందన్నారు. కావున మూడు నెలలు సీలింగ్ ఎత్తివేయాలని, గత పాత చట్టం ప్రకారం రైతుల పొలాలలో పనులు దాదాపుగా 106 రకాల పనులు చేయవలసి ఉండేది కానీ కొత్త చట్టం ప్రకారం రైతుల పొలాల్లో పనులు చేయడానికి అవకాశం లేనట్టే కనబడుతున్నదని, రైతులకు హార్టికల్చర్ కూడా కనబరచడం లేదని,ఉపాధి కూలీలకు పని ప్రదేశాలలో మెడికల్ కిట్లు,మజ్జిగ,తాగునీరు,ఒ ఆర్ఎస్ పాకెట్లు, గుడారాలు,పనిముట్లు, ఐదు కిలోమీటర్ల కంటే దూరం ఉంటే ఆటో చార్జీలు,గడ్డపారలు సాన పెట్టడానికి డబ్బులు, మార్చ్ నుండి మే వరకు సమ్మర్ అలవెన్స్ 30% ఇవన్నీ కూడా కొత్త చట్టంలో కచ్చితంగా అమలు అయ్యేలా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ మండల కార్యదర్శి దార్ల రాజశేఖర్,కనుపర్తి రాజేంద్ర, మల్లికా వెంకటరమణ మరియు నాయకులు పాల్గొన్నారు.

# ఓటర్ల అడ్రస్ మార్పులకై ఏన్యూమరేషన్ పత్రాలు పంపిణీ



ఓబులవారిపల్లి, జూన్ 23, మనం న్యూస్
తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం మంగంపేట గ్రామపంచాయతీలో 154,155,156 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి గతంలో కొన్ని కుటుంబాలకు మైనింగ్ విస్తరణ లో భాగంగా 2002 సంవత్సరంలో మ్యాపింగ్ అయిన ఓటర్లకు ప్రస్తుత ఓటర్ల కు అడ్రస్సులు, మైనింగ్ విస్తరణలో భాగంగా కొన్ని గ్రామాల ఇతర ప్రాంతాలకు తరలించడం జరిగింది.వాటికి సంబంధించి సుమారు 800 ఓట్లు పైచిలుకు అడ్రస్సులు మారడం జరిగింది. ఆ ఓట్ల కోసం బిఎల్ఓ , బిఎల్ఎ లతో రాయలసీమ జోనల్ బూత్ కమిటీ అధ్యక్షులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి కలిసి వాటి యొక్క అడ్రస్సులు ఏన్యూమరేషన్ పత్రాలు అందించే దానికి పర్యటించడం జరిగినది.ఈ కార్యక్రమంలో బిఎల్ఎ శీను, చంటి, అద్దె వెంకటేష్, భార్గవి, బిఎల్వోలు పాల్గొన్నారు.

# ఏపీఎండిసిలో పనిచేయు శ్రామికుల సమస్యలు పరిష్కరించండి

## ఏపీఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్



రైల్వే కోడూరు, జూన్ 23, మనం న్యూస్: తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గ పరిధిలోని ఓబులవారిపల్లి మండలం మంగంపేట ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ (ఏపీఎండిసి) కార్యాలయం నందు మంగళవారం ఏపీఎండిసి ఇంచార్జ్ ప్రాజెక్టు ఆఫీసర్ చెంచు సాయికృష్ణ ను కలిసి కార్మిక సమస్యలపై ఏపీ ఎం సి ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రెటరీ పోకూరు మురళి తమ సహచర శ్రామికులతో కలిసి వినతి పత్రం అందించడం జరిగినది. వినతి పత్రం అందజేసిన అనంతరం పోకూరు మురళి మాట్లాడుతూ గత 18 సంవత్సరాల నుండి సంస్థ అభివృద్ధికి ఇల్లు భూములు ఇచ్చిన ఔట్సోర్సింగ్ ట్రైనింగ్ కార్మికులుగా పనిచేయు వారి రెగ్యులైజేషన్ చేయాలని, రెగ్యులర్ ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్నటు వంటి ప్రమోషన్లు సీనియారిటీ ప్రకారం ఇవ్వాలని, విధులు నిర్వహిస్తూ మరణించిన ఔట్సోర్సింగ్ కార్మికుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని, పెండింగ్ లో ఉన్న డెత్ ఇన్సూరెన్స్ పది లక్షల రూపాయలు వెంటనే ఇవ్వాలని , దాదాపు 18 సంవత్సరాలు పనిచేసి రిటైర్డ్ అవుతున్న అవుట్సోర్సింగ్ ట్రైనింగ్ కార్మికులకు ఇవ్వవలసిన గ్రాట్యూటీ చట్టబద్ధంగా ఇవ్వాలని, రెండు సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న గిఫ్ట్ అమౌంట్ ఇవ్వాలని పలుమార్లు వ్రాతపూర్వకంగా యాజమా న్యం దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ కూడా ఇంతవరకు పరిష్కరించలేదని ఇప్పటికైనా మా యొక్క సమస్యలను పరిష్కరించి మమ్మల్ని ఆదుకోవాలని తెలియజేస్తున్నామని అన్నారు. ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన ఇంచార్జ్ అధికారి మాట్లాడుతూ సమస్యల పైన ఒక కమిటీని నియమించి సమస్యను పరిష్కరిస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో గురసాల దినేష్, బత్తలహరి, నారదాసు మణికంఠ, గుంటిగోగుల రాజాచారి, పార్ల వెంకట కిషోర్, సిరివెళ్ల రసూల్, బత్తల నరసింహ, మహబూబ్ బాషా పాల్గొన్నారు.

# జాతీయస్థాయి ఈబీఎస్‌బీ శిబిరానికి ఎంపికైన చిట్వేల్ ఎన్సీసీ క్యాడెట్లు



చిట్వేలీ జూన్ 23 మనం న్యూస్ ప్రతినిధి: తిరుపతి జిల్లా చిట్వేలీలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్సిసి ట్రూపుకు చెందిన ఆరుగురు ఎన్సీసీ క్యాడెట్లు ప్రతిష్టాత్మకమైన జాతీయ స్థాయి ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ (ఈ.బి.ఎస్.) శిబిరానికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.దుర్గరాజు, ఎన్సిసి ట్రూప్ కమాండర్ పసుపుల రాజశేఖర్ తెలిపారు. ఈ శిబిరం జూన్ నెల 24 నుండి జూలై 5 వరకు గుంటూరులో 12 రోజుల పాటు నిర్వహించబడుతుందని తెలియజేశారు. ఎన్సిసి క్యాడెట్లు తమ క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, వివిధ ఎన్సీసీ కార్యక్రమాలలో చూపిన ప్రతిభ ఆధారంగా ఈ జాతీయ స్థాయి శిబిరానికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుర్గరాజు హర్షం వ్యక్తం చేస్తూ ఎంపికైన క్యాడెట్లను అభినందించారు. ఎన్సీసీ అధికారి పసుపుల రాజశేఖర్ మాట్లాడుతూ క్యాడెట్ల కృషి, అంకితభావం ఫలితంగానే ఈ అరుదైన అవకాశం లభించిందన్నారు. ఈ శిబిరంలో సాంస్కృతిక కార్యక్రమాలు, నాయకత్వ శిక్షణ, సాహస క్రీడలు, జాతీయ సమైక్యతకు సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. జాతీయ సమైక్యత దేశంలోని విభిన్న సంస్కృతులపై అవగాహన పెంపొందించుకోవడానికి ఈ శిబిరం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. బెటాలియన్ కంపెనీ హవల్దార్ మేజర్ యమనప్ప, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు ఎంపికైన క్యాడెట్లను అభినందిస్తూ, జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభకనబర్చి పాఠశాలకు మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# చిట్వేల్ హైస్కూల్‌కు జాతీయ సేవా పథకం ఎన్.ఎస్.ఎస్ యూనిట్ మంజూరు

చిట్వేలి జూన్ 23 మనం న్యూస్ ప్రతినిధి: పి ఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ లో రాష్ట్ర స్థాయిలోనే అత్యధిక సంఖ్యలో అడ్మిషన్లు పోటెత్తుతున్నాయి. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించడంతో జిల్లా నలుమూలల నుంచే కాక ఇతర జిల్లాల నుంచి కూడా విద్యార్థుల తల్లిదండ్రులు అడ్మిషన్లకై సంప్రదిస్తున్నారు. సంస్థలో అనేక మంది విద్యార్థులు జాతీయ, రాష్ట్ర స్థాయిలలో సైన్స్ అండ్ టెక్నాలజీ, ఎన్సిసి, ఎన్.ఎం.ఎం ఎస్, స్కౌట్స్ అండ్ గైడ్స్ పోటీలలో ఉత్తమ ప్రతిభ నైపుణ్యాలతో గెలుపొందారు. సంస్థ అభివృద్ధిని పరిగణించి మినిస్ట్రీ ఆఫ్ యూత్ ఎఫైర్స్ అండ్ స్పోర్ట్స్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మరియు యోగి వేమన యూనివర్సిటీ కడపలోని జాతీయ సేవా సంస్థ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ డాక్టర్. ఎన్. వెంకట్రామిరెడ్డి చిట్వేలి పి.ఎం.శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్‌కు నూతన ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ను మంజూరు చేసినట్లు ప్రధానోపాధ్యాయులు బాలరాజు దుర్గ రాజు తెలియజేశారు. సంస్థలోని ఎన్.ఎస్.ఎస్ కార్యక్రమాల పర్యవేక్షణకు ప్రోగ్రాం ఆఫీసర్ గా పాఠశాలలో జీవశాస్త్రం ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న ఏ.శివనారాయణ గౌడ్ ను నియమించినట్లు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు తిరుమల విశ్వనాథం, భాస్కర్ రెడ్డి, సుభాష్ చంద్రబోస్, వెంకటేష్, నవీన్, పెంచలయ్య, రఫీ మరియు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చిట్వేలిలో స్కూల్, ఆయాల మండల నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు తుమ్మల రాధాకృష్ణ హాజరు**



చిట్వేలీ జూన్ 23 మనం న్యూస్ ప్రతినిధి: మండల పరిధిలోని మంగళవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఏపీ స్కూల్ ఆయా వర్కర్స్ జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ఏఐటీయూసీ రైల్వేకోడూరు నియోజకవర్గ నాయకులు కామ్రేడ్ దాసరి జయచంద్ర అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు కామ్రేడ్ తుమ్మల రాధాకృష్ణ హాజరై నూతన కమిటీ ఎన్నికను పర్యవేక్షించారు. ఈ సమావేశంలో కార్మికులు, పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన చిట్వేల్ మండల కమిటీ 5.మంది ఆఫీస్ బేరర్స్ 1.అధ్యక్షులు: గౌరమ్మ, 2.ప్రధాన కార్యదర్శి: పెంచలమ్మ, 3.కోశాధికారి: సుబ్బమ్మ, 4.ఉపాధ్యక్షులు: రాణెమ్మ 5.సహాయ కార్యదర్శులు: పుష్పలత ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు కామ్రేడ్ తుమ్మల రాధాకృష్ణ, ఏఐటీయూసీ నియోజకవర్గ నాయకులు కామ్రేడ్ దాసరి జయచంద్ర ఇరువురు మాట్లాడుతూ స్కూల్ ఆయా కార్మికుల ప్రధాన డిమాండ్లను వివరించారు. దేశవ్యాప్తంగా కనీస వేతనం రూ.26,000/- ఇవ్వాలని పోరాడుతుంటే, స్కూల్ ఆయా కార్మికులకు కేవలం రూ.6,000/- చెల్లిస్తున్నారనీ, కనీసం నెలకు రూ.15,000 జీతం ఇవ్వాలన్నారు. అలాగే ఈఎస్ఐ, పిఎఫ్, సౌకర్యం కల్పించాలి, రెండు జతల యూనిఫాంగా ఇవ్వాలనీ స్కూళ్లకు క్లీనింగ్ స్టేషనరీని ప్రభుత్వమే తప్పనిసరిగా సరఫరా చేయాలని వారు డిమాండ్ చేశారు. తదుపరి డిఇఓ సంతకంతో కూడిన గుర్తింపు కార్డులు ఇవ్వాలనీ, ఉపాధికి రక్షణ కల్పించి, ఉద్యోగ భద్రత కల్పించాలనీ, ప్రతి నెల కనీసం రెండు పని రోజుల సెలవు ఇవ్వాలనీ, అలాగే గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలనీ. ఈ డిమాండ్ల సాధన కోసం ఏఐటీయూసీకి అనుబంధంగా ఉన్న ఏపీ స్కూల్ ఆయా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటాలు సాగిస్తుందని తెలిపారు. విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ని కలిసి సమస్యలపై చర్చించి జీతాల పెంపు కోసం ప్రయత్నం చేస్తామని అన్నారు. అందుకు కార్మిక వర్గం కదిలి పోరాటాలకు రావాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో స్కూల్ ఆయా వర్కర్స్ యూనియన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ద్విచక్రవాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి

**ఉల్లంఘిస్తే చట్టప్రకారం చర్యలు**

**జిల్లా ఎస్.పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ హెచ్చరిక**




కడప మనం న్యూస్ జూన్ 23 ద్విచక్రవాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ హెచ్చరించారు. మంగళవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన వాహన తనిఖీల్లో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 93 కేసులు నమోదు చేసి, రూ. 29,495 జరిమానా విధించడం జరిగిందని జిల్లా తెలిపారు. ద్విచక్రవాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, కార్లలో వెళ్లే వారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని జిల్లా ఎస్.పి సూచించారు. రాంగ్ రూట్ డ్రైవింగ్ ప్రమాదకర మని , రాంగ్ రూట్ డ్రైవింగ్ పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.





# కులమతాల మధ్య చిచ్చు పెట్టే రాజకీయాలు చేయడం జగన్ డీఎన్ఏలోనే ఉంది

**ప్రతి చిన్న విషయాన్ని జగన్ అండ్ కో రాజకీయం చేస్తోంది - రాజంపేట అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎద్దల సాగర్**

రాజంపేట జూన్ 23(మనం న్యూస్): కులాలు, మతాల మధ్య చిచ్చు పెట్టే రాజకీయాలు చేయడం జగన్ డీఎన్ఏలోనే ఉందని రాజంపేట అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎద్దుల విజయసాగర్ ధ్వజమెత్తారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో సామాజిక వర్గాలకు చెందిన వారికి డీఎస్సీ ఉద్యోగాలు వచ్చాయని, కానీ తప్పుడు ప్రచారం చేస్తూ జగన్ లబ్ధి పొందాలని చూస్తున్నారని ఆరోపించారు. ప్రతి దానికి కులం రంగు పులమడం గొడ్డలి పార్టీ నైజమని, డాక్టర్ సుధాకర్, అమర్‌నాథ్ వంటి ఘటనల్లో కూడా వైసీపీ వైఖరిపై విమర్శలు చేశారు. వైకాపా ప్రభుత్వంలో శాంతిభద్రతలు పూర్తిగా గాడితప్పాయని, రాష్ట్రంలో మతపరమైన వివాదాలు కూడా చోటుచేసుకున్నాయని ఎద్దుల విజయసాగర్ వ్యాఖ్యానించారు. వైసీపీ పెట్టిన సభ.. కాపు ఆత్మీయ సభ కాదని, రాజకీయ నిరుద్యోగుల ఆత్మనాద సభ అని విమర్శించారు. కాపులకు చంద్రబాబు ప్రభుత్వం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు ఇచ్చిందని, జగన్ రెడ్డి తీసేశారని ఆరోపించారు. ఇప్పుడు వైసీపీ నేతలు ఈ విషయంపై మాట్లాడటం విడ్డూరంగా ఉందని అన్నారు. కాపులకు జగన్ ఏం చేశారని రాజంపేట అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ



మాజీ చైర్మన్ ఎద్దుల విజయసాగర్ ప్రశ్నించారు. కాకినాడ నడిబొడ్డున కాపులకు రిజర్వేషన్లు ఇవ్వలేమని జగన్ రెడ్డి చెప్పలేదా అని నిలదీశారు. ప్రతి చిన్న విషయాన్ని జగన్ అండ్ కో రాజకీయం చేస్తున్నారని, ధర్మం వద్దు వైఖరితో ముందుకు వెళుతున్నారని విమర్శించారు. శాశ్వతంగా కులాలను విడగొట్టి రాజకీయాలు చేయాలని చూస్తున్నారని ఎద్దల విజయ సాగర్ ఆరోపించారు. 2024 ఎన్నికల్లో ప్రజలు, మహిళలు, కూలీలు మధ్య చిన్నచూపు చూడవద్దని గౌరవం కోసం చూపించారు. వైసీపీ కాపు నేతలను రెచ్చగొట్టి, తప్పుడు ప్రచారాలు చేయించి, జైలు పంపే ప్రయత్నాలు చేసిందని రాజంపేట అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏద్దల విజయసాగర్ ఆరోపించారు. కాపు నేతలను బూతు నేతలుగా, రౌడీ నేతలుగా జగన్ తయారు చేస్తున్నారని విమర్శించారు. కాపు నేతలు అలా మారకుండా జాగ్రత్తగా ఉండాలని, కాపు సమాజం, కూటమి ప్రభుత్వం ప్రజల అభివృద్ధికి పనిచేస్తుందని తెలిపారు. కాపు నేతలను తయారు చేసిన ఘనత వైసీపీ పార్టీకే దక్కుతుందని సాగర్ అన్నారు. కులాలు, మతాల మధ్య చిచ్చు పెట్టే రాజకీయాలు చేయడం జగన్ డీఎన్ఏలోనే ఉందని రాజంపేట అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎద్దుల విజయసాగర్ ధ్వజమెత్తారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో సామాజిక వర్గాలకు చెందిన వారికి డీఎస్సీ ఉద్యోగాలు వచ్చాయని, కానీ తప్పుడు ప్రచారం చేస్తూ జగన్ లబ్ధి పొందాలని చూస్తున్నారని ఆరోపించారు.

# పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**డాక్టర్ శివప్రసాద్, డాక్టర్ సల్మా, సిడిపిఓ నిర్మల జ్యోతి..**

**పుట్టిన బిడ్డ నుండి 5.సంవత్సరాల లోపు పిల్లలకు తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించండి**






చిట్వేలీ జూన్ 23 మనం న్యూస్ ప్రతినిధి: చిట్వేలి స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో డాక్టర్ శివప్రసాద్ గౌడ్, డాక్టర్ సల్మా అధ్యక్షతన అంగన్వాడీ సీడీపీఓ నిర్మల జ్యోతి ఆధ్వర్యంలో ఆదివారం జరగబోయే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంగళవారం ఏఎన్ఎంలకు, ఆశాలకు, అంగన్వాడి సిబ్బందికి వైద్య అధికారులు పిలుపునిచ్చారు. అదేవిదంగా ఈ కార్యక్రమంలో తీసుకోవలసిన జాగ్రత్తలను వైద్యులు తెలియపరిచారు. ఈ పల్స్ పోలియో కార్యక్రమం 3 రోజుల పాటు జరుగుతుందనీ. మొదటి రోజు ఆదివారం ప్రతి బూత్ లలో నిర్వహించడం జరుగుతుందని. మిగతా 2 రోజులు ఇంటింటికి తిరిగి మిగిలిపోయిన వాళ్ళను గుర్తించి పల్స్ పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని అన్నారు. చిట్వేలీ మండలంలోని ప్రజలు ప్రతి ఒక్కరు పుట్టిన బిడ్డ నుండి 5 ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు వారి తల్లి తండ్రులు తప్పకుండ ఈ పల్స్ పోలియో చుక్కలను వేయించుకోవాలని వైద్య సిబ్బంది తెలియపరిచారు.

ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం లు, ఆశాలు, అంగన్వాడీ సిబ్బంది అందరూ కలిసి మండలంలో ఒక్క పిల్లవాన్ని కూడా మిస్ కాకుండా ఫల్స్ పోలియో చుక్కలు వేపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివప్రసాద్ గౌడ్, డాక్టర్ సల్మా, సీడీపీఓ నిర్మల జ్యోతి, హెచ్.ఈ.ఓ విజయకుమార్, పి.హెచ్.ఎన్ విజయకుమారి, హెల్త్ సూపర్వైజర్ ఇస్మాయిల్ బాషా, అంగన్వాడీ సూపర్వైజర్స్ వసుంధర, రేఖరాణి, ఏఎన్ఎమ్ లు, ఎం.ఎల్.హెచ్.పి.ఎస్ లు, అంగన్వాడీ టీచర్స్, మరియు ఆశాలు పాల్గొన్నారు.

# బల్లిని చూసి కొంతమంది ఎందుకు అంతలా భయపడిపోతారు?

**మెదడు హెచ్చరిక వ్యవస్థే అసలు కారణం - చిన్ననాటి జ్ఞాపకాలూ భయాన్ని పెంచుతాయి**

**కుటుంబ ప్రభావం కూడా కీలకమే - ఆకస్మిక కదలికలతో ఆందోళన**

**కొందరిలో ఫోబియాగా మారే ప్రమాదం - చికిత్సతో భయాన్ని అధిగమించే అవకాశం**

గోడపై ఓ చిన్న బల్లి కనిపించగానే కొందరు గదినే ఖాళీ చేస్తారు. మరికొందరు అరుస్తూ బయటకు పరుగులు తీస్తారు. 'అది ఏం చేయదు కదా' అని చెప్పినా వారి భయం మాత్రం తగ్గదు. అసలు బల్లులను చూసి కొందరు ఎందుకు అంతలా భయపడతారు? దీనికి వెనుక మన మెదడు, అనుభవాలు, చిన్ననాటి జ్ఞాపకాలు కీలక పాత్ర పోషిస్తాయని మానసిక ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

**మెదడు ఇచ్చే హెచ్చరిక**

బల్లులు వేగంగా కదలడం, అకస్మాత్తుగా కనిపించడం చాలామందిలో అసౌకర్యాన్ని కలిగిస్తుంది. ప్రమాదం లేకపోయినా మెదడు దాన్ని ఒక ముప్పుగా భావించి 'ఫైట్ ఆర్ ఫ్లైట్' ప్రతిస్పందనను యాక్టివేట్ చేస్తుంది. దీంతో గుండె వేగంగా కొట్టుకోవడం, చెమటలు పట్టడం, వణుకు రావడం, అక్కడి నుంచి వెంటనే వెళ్లిపోవాలనే భావన కలుగుతుంది. కొందరిలో ఇది భయం



కంటే అసహ్యం లేదా విరక్తి రూపంలో కూడా కనిపించవచ్చు.

**చిన్ననాటి అనుభవాల ప్రభావం**

ఈ భయం చాలా సందర్భాల్లో చిన్నప్పుడే మొదలవుతుంది. ఇంట్లో పెద్దలు బల్లిని చూసి భయపడటం, అరవడం చూసి పిల్లలు కూడా అదే ప్రవర్తనను నేర్చుకునే అవకాశం ఉంటుంది. అలాగే బల్లి ఒక్కసారిగా మీద పడటం లేదా దగ్గరగా కనిపించడం వంటి అనుభవాలు మెదడులో బలమైన జ్ఞాపకాలుగా నిలిచిపోతాయి. ఆ జ్ఞాపకాలు పెద్దయ్యాక కూడా భయాన్ని కొనసాగిస్తాయి.

**ఎప్పుడు ఫోబియాగా మారుతుంది?**

బల్లిని చూసి ఒక్కసారి భయపడటం సహజం. కానీ బల్లి ఉంటుందేమో నని గదుల్లోకి వెళ్లకుండా ఉండటం, గోడలు పదేపదే పరిశీలించడం, ఒంటరిగా ఇంట్లో ఉండలేకపోవడం వంటి పరిస్థితులు ఏర్పడితే అది ఫోబియాగా మారినట్లే. అయితే దీనికి చికిత్స ఉందని మానసిక నిపుణులు చెబుతున్నారు.

కాగ్నిటివ్ బిహేవియరల్ థెరపీ (సీబీటీ), క్రమంగా భయాన్ని తగ్గించే ఎక్స్‌పోజర్ థెరపీ వంటి పద్ధతులతో ఈ సమస్యను అధిగమించే అవకాశం ఉందని సూచిస్తున్నారు.